e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 18-05-2026 సంపుటి : 1 సంచిక :327 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# దేశాల భవిష్యత్‌కు

## ప్రపంచ టెలీకమ్యూనికేషన్ కీలకం

- దేశాల భవిష్యత్‌కు ప్రపంచ టెలీకమ్యూనికేషన్ కీలకం కానుందని సీఎం చంద్రబాబు అన్నారు.
- ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్' ప్రారంభోత్సవం తర్వాత.. ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థ దిశగా మరో ముఖ్యమైన అడుగు పడిందన్నారు.
- దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు జరుగుతున్నాయన్నారు.
- భారత ప్రభుత్వ టెలీకమ్యూనికేషన్ విభాగానికి చెందిన సీడాట్, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో దేశంలో తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఏర్పాటు కానుందని చెప్పారు.





## భారత్‌కు చేరిన మరో ఎల్పీజీ నౌక 'సైమి'

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో దేశంలో ఇంధన సరఫరాపై ఆందోళన నెలకొంది. ఈ తరుణంలో ఎల్పీజీని తీసుకొస్తున్న మరో భారత నౌక 'సైమి' హర్మూజ్‌ను దాటి సురక్షితంగా భారత్‌కు చేరింది. ఆదివారం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు చేరిన ఈ ట్యాంకర్‌లో సుమారు 20,000 టన్నుల ఎల్పీజీ గ్యాస్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఖతార్‌లోని రాస్ లఫాన్ టెర్మినల్ నుంచి బయల్దేరిన ఈ క్యారియర్.. మే 13న హర్మూజ్‌ను దాటింది. మరో నౌక 'సన్‌షైన్' గురువారం హర్మూజ్ ను దాటిందని.. 46,427 టన్నుల ఎల్పీజీతో సోమవారం నాటికి న్యూ మంగళూరు పోర్టుకు చేరుకుంటుందని నౌకాయాన శాఖ వెల్లడించింది.

## అమరావతి.. నిర్మాణ నిర్మాణ దశలోనే అందర్నీ ఆకర్షిస్తోంది

చంద్రబాబు విజన్ నమ్మి భవిష్యత్ తరాల కోసం కృషి చేస్తున్నారు.



## ప్లే ఆఫ్స్‌కు ఆర్సీబీ.. పంజాబ్‌కు వరుసగా ఆరో ఓటమి



## తిరుపతిలో కుప్పకూలిన భవనం ఎలివేషన్ గోడ




తిరుపతి గ్రామీణ మండలం పేరూరులో.. తిరుపతి-చంద్రగిరి జాతీయ రహదారి పక్కనే నిర్మాణంలో ఉన్న ఓ భవనం ఎలివేషన్‌గోడ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, ఘటనా స్థలిలో నిలిపిఉంచిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి.

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే



ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం డబ్బులిస్తున్నా.. రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదు. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వమే వారికి సమాధానం చెప్పాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి" అని కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం





## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ బీఎల్ఏలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు.



## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని

హైకోర్టు ఆదేశాలతో మాజీ మంత్రి, వైకాపా నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. తెదేపా నేత పిల్లి కోటి ఫిర్యాదుతో విడదల రజనీతో పాటు మరికొందరిపై చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది.

## భానుడి భగ భగ.. వారం రోజులు జాగ్రత్త..!



# పిల్లలు సోషల్ మీడియా నుండి నియంత్రించే మార్గాల గురించి అవగాహన



గాయత్రి వార్తలు
వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ది. 17.05.2026న మైలవరం శాఖ గ్రంధాలయం నందు విద్యార్థుని, విద్యార్థులకు ఏ. పుల్లారెడ్డి (గ్రానూ) జెడ్ పి హెచ్ ఎస్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు సోషల్ మీడియా నుండి నియంత్రించే మార్గాల గురించి వివరించడం జరిగింది,ప్రత్యమ్యాయ వ్యాపకాలు సోషల్ మీడియాకు బదులుగా పిల్లలను క్రీడలు పెయింటింగ్ లేదా సంగీతం వంటి వాటిని అలవాటు చేసుకోవాలని కోరారు.టెక్నాలజీ రహిత సమయం పిల్లలు మరియు పెద్దలు భోజనం చేసేటప్పుడు మరియు నిద్రపోయే ముందు కనీసం ఒక గంట పాటు ఫోన్లు వాడకుండా ఉండాలని సూచించారు. బయటకు తీసుకు వెళ్లడం, కొత్త ప్రదేశాలు సందర్శించడం వల్ల వారి ఒంటరితనం తగ్గి,సోషల్ మీడియా వైపు వెళ్లకుండా ఉంటారని సూచించారు. తదుపరి కథలు చదివించి చెప్పించడమైనది.చెస్, క్యారమ్స్ ఆటలు ఆడించడమైనది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జీడిమామిడి తోట లో పేకాటరాయుళ్లు

**- ఐదుగురిని అరెస్ట్ చేసిన తుని రూరల్ పోలీసులు**



గాయత్రి వార్తలు
రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హంసవరం గ్రామ శివారు జీడిమామిడి తోటలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై ఆదివారం తుని రూరల్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఎస్ఐ బి. కృష్ణమాచారికి అందిన ముందస్తు సమాచారం మేరకు, పై అధికారుల ఆదేశాల ప్రకారం, సిబ్బంది మరియు సర్కిల్ క్రైమ్ పార్టీతో కలిసి ఈ రైడ్ చేపట్టారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుండి రూ. 3,800/- నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, జూద వ్యసనానికి దూరంగా ఉండాలని, లేదంటే కుటుంబాలను రోడ్డున పడేస్తారని హెచ్చరించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- కాకినాడ జిల్లా పోలీసులు**



గాయత్రి వార్తలు
జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ముందస్తు ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు మరియు చెడు నడత గల వ్యక్తులకు స్థానిక పోలీసు అధికారులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత జీవన విధానం, వారు చేస్తున్న పనులపై ఆరా తీసిన అధికారులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే ఊపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అల్లర్లు, గొడవలు సృష్టించినా.. భూదందాలు, బెదిరింపులకు దిగినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యమని, ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# నిర్వాసితులకు వరం... కూటమి ప్రభుత్వం రావడం

**- సర్ ఆర్థర్ కాటన్ జయంతి రోజున నిర్వాసితులకు రూ.300కోట్లు విడుదల చేసిన సీఎం చంద్రబాబు**

**- సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల టిడిపి అధ్యక్షులు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వం కోల్పోయి త్యాగధనులుగా మిగిలిన నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం వల్లనే న్యాయం జరుగుతుందని టిడిపి కుక్కునూరు,వేలేరుపాడు మండలాల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు,అమరవరపు అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2014,2024లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం అందజేశారని తెలిపారు.
సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా శుక్రవారం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 41.15కాంటూర్ లోని 15గ్రామాలకు రూ.300కోట్ల నిధులను సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేశారు.మంత్రి నిమ్మల రామానాయుడు,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ఏపి ట్రై కార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులుతో పాటు రెండు మండలాలకు చెందిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**నాగును అక్కున చేర్చుకున్న సీఎం చంద్రబాబు :**

ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశానికి టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు)చేరుకోగానే వెంటనే సీఎం చంద్రబాబు ఆప్యాయంగా నాగును దగ్గరకు తీసుకొని అక్కున చేర్చుకున్నారు.కుక్కునూరులో ఉన్న విద్యుత్ సమస్యలు,నిర్వాసితుల సమస్యలు,ఆర్డఆర్ పెండింగ్ నిధుల సమస్యలను చెప్పారు.స్పందించిన సీఎం వెంటనే జిల్లా కలెక్టర్ ను పిలిచి నాగు చెప్పిన సమస్యలను వీలయినంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.









**కూటమి ప్రభుత్వమే మాకు అండ : మాజీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు**

రెండు మండలాల నిర్వాసితులకు సీఎం చంద్రబాబు రూ.300 కోట్ల నిధులను విడుదల చేయడం పట్ల కుక్కునూరు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు స్పందించారు.గత ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులకు రూ.2వేల కోట్లయితే ఎలాగోలా ఇవ్వొచ్చుగాని,రూ.20వేల కోట్లు పరిహారం ఇవ్వలేనని,దేవుడిపై భారం వేసి వైఎస్ జగన్ చేతులుదులపడంతో ఆందోళన చెందామని, కూటమి ప్రభుత్వం రాగానే నిర్వాసితులు పడుతున్న బాధలు చూసి, పరిహారం పెంచి,నిధులు విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడే మాకు అండ అని పిచ్చుక రాజు తెలిపారు.

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేసిన

**- ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్**

గాయత్రి వార్తలు
ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆదివారం ప్రజలకు క్రోసూరు లో ముఖ్య సూచనలు చేశారు. అధిక రక్తపోటుకు సాధారణంగా ఎటువంటి స్పష్టమైన లక్షణాలు ఉండవని, అందుకే దీనిని “సైలెంట్ కిల్లర్”అని పిలుస్తారని పేర్కొన్నారు దీనిని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోకపోతే గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, చూపు కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యంవంతమైన వ్యక్తికి సాధారణ రక్తపోటు 120/80 ఎఎంస్త్ర గా ఉండాలన్నారు ప్రస్తుతం ఒక వ్యక్తి బీపీ నిరంతరంగా 140/90 ఎఎంస్త్ర లేదా అంతకంటే ఎక్కువ ఉంటే దానిని






హైపర్ టెన్షన్ గా గుర్తిస్తారు జీవన విధానంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా బీపీని సులభంగా అదుపులో ఉంచుకోవచ్చు. రోజువారి ఆహారంలో ఉప్పు వాడకం తగ్గించడం, పండ్లు, ఆకుకూరలు, పొటాషియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి అన్నారు క్రమం తప్పకుండా రోజుకు కనీసం 30 నిమిషాలు పాటు నడక, యోగా లేదా వ్యాయామము చేయాలనీ పేర్కొన్నారు పొగ త్రాగటం, మద్యపానం అలవాటులకు దూరంగా ఉండాలన్నారు ఒత్తిడిని అధిగమించటం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. రక్తపోటు సంఖ్యలను క్రమం తప్పకుండా పరీక్షించుకుంటూ ఉండాలని పేర్కొన్నారు 20 26 ప్రపంచ రక్తపోటు దినోత్సవం యొక్క థీమ్: కంట్రోలింగ్ హైపర్ టెన్షన్ టుగెదర్ (అధిక రక్తపోటును కలిసి నియంత్రిద్దాం!

# లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

**- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్**

గాయత్రి వార్తలు
జగ్గంపేట నియోజకవర్గంలో ఈనెల 18, 19 తేదీల్లో పర్యటించనున్న రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.గండేపల్లి మండలం జెడ్. రాగంపేట పంచాయతీలోని పరిణయ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న కాళీ లేఔట్ లోకేష్ బస కోసం సూపర్ స్ట్రక్చర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. తాళ్లూరు లిఫ్ట్ పైలాన్ పనులను, రచ్చబండ నిర్వహించే ప్రాంతాన్ని స్వయంగా ఈ ఏర్పాట్లను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా స్వయంగా పర్యవేక్షించారు.పర్యటన షెడ్యూల్:- సోమవారం సాయంత్రం లోకేష్ జగ్గంపేట చేరుకుని పరిణయ ఫంక్షన్ హాల్ ప్రక్కన బస చేయనున్నారు.- పామాయిల్ రైతులతో ముఖాముఖి కార్యక్రమం - తాళ్లూరు లిఫ్ట్ 52 కోట్లతో మరమ్మత్తుల శంకుస్థాపన- రాజపూడిలో రచ్చబండ కార్యక్రమం పరిణయ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ముఖాముఖి ఈ పర్యటన యువతకు, రైతులకు, కార్యకర్తలకు ఉపయోగపడేలా రూపొందించామని జ్యోతుల





నవీన్ తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జగ్గంపేట, గోకవరం మండలాల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, కందుల చిట్టిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, జాస్తి వసంత్, బత్తుల ఎస్ బాబు, అడబాల ఆంజనేయులు, సాంబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పాలువాయి గ్రామ టోల్ గేట్ రెడీ!

**- టోల్ గేట్ రాకపోకలు ప్రారంభం నిర్మాణ వ్యయం రూ. 225 కోట్లు**

గాయత్రి వార్తలు
మండలంలోని పాలువాయి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన టోల్ గేట్ ద్వారా నేటి నుంచి రాకపోకలు ప్రారంభించడానికి సన్నాహాలు చేశారు. 167 ఏడి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా 77 సెంట్ల విస్తీర్ణంలో టోల్ గేట్ ఏర్పాటు చేశారు. గత రెండు రోజుల నుంచి నిర్వహించిన ట్రయల్ రన్ పూర్తిగా విజయవంతమైంది.. మొత్తం 8 ద్వారాలను ఇరువైపులా రాకపోకలు సాగించడానికి నిర్మించారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టోల్ గేట్ ఏర్పాటు చేసిన ప్రదేశానికి 20 కి.మీ దూరంలోని గ్రామాల వారి కార్లు, ట్రాక్టర్లు రాకపోకలు సాగించడానికి నామమాత్రపు రుసుం వసూలు చేయడంతో పాటు కన్సెషన్ పాసులు ఇవ్వనున్నారు. జాతీయ రహదారుల. నిబంధన మేరకు 6 కి.మీ పరిధిలోని గ్రామాల వారికి నాలుగు చక్రాల వాహనాలకు పూర్తి మినహాయింపు ఇవ్వాల్సి ఉంది. దాచేపల్లి నుంచి



మాచర్ల వరకు 41 కి.మీకు గాను ఈ ఒక్కచోటే టోల్ గేట్ను ఏర్పాటు చేశారు. ఈ జాతీయ రహదారి పనులు 2022 జనవరిలో లాంఛనంగా ప్రారంభించారు.

# నవజీవన్ ఆర్గనైజేషన్- సి.సి- పి.యు ప్రాజెక్టు వారిచే అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్

**– లైట్ మెమోరియల్ డే సందర్భంగా హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పై అవగాహన**

గాయత్రి వార్తలు

ఎ.పి.శాక్స్ వారి సలహాతో తిరుపతి జిల్లా దిశా వారి సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్- సి.సి- పి.యు ప్రాజెక్టు - నాయుడుపేట వారు ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా నవజీవన్- సి.సి- పి.యు ఆఫీస్ నుండి ఓల్డ్ మండలం రెవెన్యూ ఆఫీస్ వరకు సంస్థ సిబ్బంది వారిచే కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హెచ్.ఐ.వి వ్యతిరేక నినాదాలతో సాగింది. అనంతరం ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ, అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా, హెచ్.ఐ.వి బాధితులకు సంఘీభావం తెలిపేందుకు మరియు హెచ్.ఐ.వి తో మరణించినవారికి వారి యొక్క ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుతూ ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఇదే విధంగా సూళ్లూరుపేట, దొరవారిసత్రం, వెంకటగిరి ఏరియాలలో కూడా అక్కడ పని చేస్తున్న సిబ్బంది వారిచే హెచ్.ఐ.వి బాధితులకు సంఘీభావం తెలిపేందుకు ఈ క్యాండిల్ లైట్ డే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది అని, ఇక్కడ ఈ కార్యక్రమం ద్వారా సుమారు 400 మంది పట్టణ ప్రజలు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన పొందారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ




సిబ్బంది అయిన కె. బాలాజి, కవిత, శ్రీలత, మంజుల, శ్రావణి, నందిని, సాయి లక్ష్మి, ఐశ్వర్య, ముని కుమారి మరియు పి.ఇ లు అయిన ఆదిలక్ష్మి, భారతి, అప్సాన, మహేశ్వరి, ఇతర మహిళలలు మరియు పట్టణ ప్రజలు 400 మంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి జనసేన అండ

**– అబాక గ్రామంలో కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఉయ్యాల ప్రవీణ్ రూ.21 వేల ఆర్థిక సహాయం అందజేత**

గాయత్రి వార్తలు

సూళ్లూరుపేట మండలం:జనసేన పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మరోసారి నిరూపిస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మానవత్వాన్ని చాటుకున్నారు. సూళ్లూరుపేట మండలంలోని అబాక గ్రామంలో ఆదివారం పార్టీ కార్యకర్త దెయ్యాల శేఖర్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శంకు సురేష్, ఆటల కృష్ణారావు సహకారంతో, మండల అధ్యక్షుడు ఆవుల రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఉయ్యాల ప్రవీణ్, కుటుంబ సభ్యులను ఓదార్చి కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ.21 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీకి





వెన్నెముకలాంటివారని, వారు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పార్టీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని, కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడం, బాధలో ఉన్న వారిని ఆదుకోవడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం అదే గ్రామంలో నివసిస్తున్న సీనియర్ జర్నలిస్ట్, ఐడీజేఎన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ నివాసానికి ఉయ్యాల ప్రవీణ్ వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక అంశాలు, రాజకీయ పరిస్థితులపై స్నేహపూర్వకంగా చర్చించారు. ప్రజా సమస్యలను సమాజం ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అభినందించారు. గ్రామ ప్రజలతో కూడా ముచ్చటించిన ఉయ్యాల ప్రవీణ్, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తొప్పాని బాబు, నాగరాజు, వంశీ, ధనంజయ, సుబ్బయ్య తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
14

# సర్వారెడ్డి కండ్రికలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి వేగం

**– వేనాటి సుమంత్ రెడ్డి ఆలయ నిర్మాణానికి సహాయంగా నగదు అందజేత**

గాయత్రి వార్తలు

సూళ్లూరుపేట మండలం సర్వారెడ్డి కండ్రిక గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వేనాటి సుమంత్ రెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి దేవాలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని భక్తులు, పెద్దల కోరిక మేరకు నిర్మాణంలో కొనసాగుతున్న దేవస్థానం పనుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. ఆలయ నిర్మాణం ఆలస్యం కాకుండా అందరూ ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులతో సమావేశమై నిర్మాణ పనులపై చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేవస్థానం నిర్మాణానికి తనవంతు సహకారంగా



కొంత నగదును అందజేసిన సుమంత్ రెడ్డి, గ్రామ ప్రజలు కూడా తమ వంతు సహాయం అందించాలని కోరారు. గ్రామ యువత ముందుండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో ఐక్యత ఉంటే ఏ పని అయినా విజయవంతంగా పూర్తి చేయవచ్చని అన్నారు.అనంతరం గ్రామ యువకులతో సరదాగా మాట్లాడుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, యువత భవిష్యత్, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామంలో దేవస్థానం నిర్మాణానికి సుమంత్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ కలిసి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి మహాసంప్రోక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువత, మహిళలు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజపూడి వేదికగా యువగళం స్ఫూర్తికి నాంది

**– ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పి. రాజశేఖర్**



గాయత్రి వార్తలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ చేపట్టనున్న రచ్చబండ కార్యక్రమం జగ్గంపేట మండలం రాజపూడిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి.ఈ కార్యక్రమం యొక్క ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్, శ్రేణులను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తున్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్‌లి ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రచ్చబండ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి మార్గం సుగమం చేసేందుకు నారా లోకేష్ రానున్నారు. ప్రజలతో మమేకమయ్యే ఈ వేదిక, గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరో అడుగుగా నిలుస్తుంది అని అన్నారు.జిల్లా నాయకత్వం, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .

# జిల్లా మహాసభల్లో నిజమైనజర్నలిస్టులకు జీతాలు ఇవ్వాలి అల్తాఫ్ బాబా

గాయత్రి వార్తలు

ఇబ్రహీంపట్నం ముత్తవరపు కళ్యాణ మండపంలో ఆదివారంజరిగిన ్చూూఔజీఖీ– ్చూూదీజీూ, జిల్లా మహాసభలో ఎన్టీఆర్ జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి తన కృషి నిరంతరం కృషి చేస్తానూ అనిఅల్తాఫ్ బాబా అన్నారు. ఈ క్రమంలో సమాజానికి సేవ చేసే ప్రతి ఒక్క అర్హత కలిగిన జర్నలిస్టులకు జీతాలు ఇవ్వాలని మాట్లాడారు ప్రతిక్షణం కూడా బాధిత ప్రజల పక్షాన నిలబడుతూ అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు వారిదిగా నిలుస్తూ వారి తప్ప ఒప్పులను వారి కలం నుంచి వచ్చే అక్షరాల ద్వారా అక్రమాలు చేయాలనుకునే వారిని నిజాయితీగల జర్నలిజం చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ బాధింపబడిన వారికి వెన్ను దన్నుగా నిలబడే జర్నలిస్టులు నిత్యము కత్తి మీద సాములాగా పోరాటం చేస్తూ నిజమైన జర్నలిజం చేస్తూ అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ప్రభుత్వంజీతభత్యాలు ఇవ్వాలని అన్నారు ఈ సందర్భంగా అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు అహర్నిశలు శ్రమిస్తూ ఎటు పోతే ఏ ప్రాణహాని ఉందో అని తన భార్య పిల్లలను సైతం లెక్కచేయకుండా జర్నలిజం అనే వృత్తి చేసే నిజాయితీగల జర్నలిస్టులకు నా వంతు సహాయ సహకారాలు నిత్యముకొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మహాసభలో ఉన్న జర్నలిస్టు సోదరులందరూ కూడా హర్ష ధ్వనులతో హర్షంవ్యక్తం చేశారు.




# నేడు ఆలయ భూముల కౌలు వేలం పాటలు

గాయత్రి వార్తలు

మండలంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లి ఖార్జున స్వామి వారి కృష్ణానది ఒడ్డున సత్రశాల ఆలయ భూమలకు నేడు కౌలు వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ ఈవో గాదె రామిరెడ్డి తెలియజేశారు . 48 ఎకరాల పొలం పాలువాయి గ్రామ శివారులో ఉంది. పాత పాలువాయి శివాలయంలో ఈ వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. ఈ వేలం పాటలో ముందుగా రూ.5 వేలు డిపాజిట్ చేసి పాటలో పాల్గొనాలన్నారు.




# అతిథిగా జాక్వెలిన్ మెరుపులు?

వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణం చేసే కథా నాయిక యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నయీ నవేలి'. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నట్లు సమాచారం. "జాక్వెలిన్ ఇందులో అతిథిగా కనిపించినా.. ఆమె పాత్ర కథాంశానికి కీలకంగా ఉండనుంది. ప్రస్తుతం ఈ విషయాన్ని చిత్రబృందం గోప్యంగా ఉంచుతున్నప్పటికీ.. ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసిందామె. ఇంతక ముందు జాక్వెలిన్, యామి.. 'భూత్ పోలీస్' చిత్రంలో కలిసి నటించారు" అని బాలీవుడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జానపద కథల నుంచి ప్రేరణ పొందిన హారర్ కామెడీగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఆనంద్ ఎల్.రాయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి ప్రత్యేక పాటలతో అలరించే జాక్వెలిన్.. ఈసారి అతిథిగా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

### ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

## అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



## క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

# కొన్ని చిత్రాలు నాకో పీడకల

నేటి కాలంలో నిజాన్ని మరీ ఎక్కువగా మాట్లాడితే సినిమా కూడా ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక సోనాక్షి సిన్హా. వైవిధ్యమైన కథలతో ఇటు వెండితెరపై.. మరోవైపు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్న నాయికీమె. త్వరలో ఈ భామ.. నటి జ్యోతికతో కలిసి 'సిస్టమ్' అనే లీగల్ డ్రామాతో అమెజాన్ ప్రైమ్ వేదికగా అలరించడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి.. రాబోయే ఈ సినిమా, తన కెరీర్ ప్రారంభ రోజులు, పరిశ్రమ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ఈ సినిమాలో నేను నేహా రాజ్‌వంశ్ అనే ప్రాసిక్యూటర్‌గా కనిపించనున్నా. తన విలువలు, సూత్రాల కోసం గట్టిగా నిలబడే మహిళ ఆమె. సరైనది సాధించడానికి పోరాడుతుంది. నేను ఇంతక ముందెప్పుడూ లాయర్ పాత్ర పోషించలేదు కాబట్టి.. ఇందులో న్యాయవాదిగా నటించడం ఆసక్తికరంగా అనిపించింది. ఒక నటిగా కోర్టు సన్నివేశాల్లో నేను లీనమైపోయాను. ఇందులో నటి జ్యోతికతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవం. అలాంటి అద్భుతమైన నటితో కలిసి పనిచేయడం వల్ల నాలోని నైపుణ్యాల్ని మరింత మెరుగు పరుచుకోనే అవకాశం వచ్చింది".



### క్లిష్ట సమయాల్లో ఉన్నాం

"ప్రస్తుత కాలంలో ఒక కథను నిజాయతీగా చెప్పడం చాలా కష్టమైపోతుంది. క్రియేటర్స్‌గా మనం క్లిష్టమైన సమయాల్లో ఉన్నాం. గతంలో ఉన్నంత స్వేచ్ఛ ఇప్పుడు మాకు లేదు. నిజాన్ని మాట్లాడటం ఇప్పుడు కష్టంగా మారింది. సమాజంలోని యథార్థమైన నిజాలను తెరపైకి తీసుకురావాలంటే భయపడాల్సిన వాతావరణం ఉంది. ప్రస్తుత పరిస్థితుల వల్ల కథలను ఎంచుకునేటప్పుడు దర్శకనిర్మాతలు కూడా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉండే ఇతివృత్తాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు రాబోయే 'సిస్టమ్' వ్యవస్థలోని లోసుగులను ప్రశ్నించేదే అయినా... ఇలాంటి కథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక సవాల్‌తో కూడుకున్న పని".

### తప్పు చేసినా ముందుకు సాగడమే

"కొన్ని ప్రాజెక్టులు నాకు పీడకలల్ని, పశ్చాత్తాపాన్ని మిగిల్చాయి. ఆ చిత్రం కథ, పాత్ర బాగుందని భావించి మీరు దానిలో భాగమవుతారు. కానీ ఆ తర్వాత అది వేరే విధంగా రూపుదిద్దుకుంటుంది. షూటింగ్ జరుగుతున్న సమయంలో పరిస్థితులు మారిపోతాయి. దాంతో మీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. 'అసలు నేను దీన్ని ఎందుకు ఒప్పుకున్నాన'ని మదన పడతారు. మీకు అక్కడ ఉండాలనిపించదు. నా విషయంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలానే జరిగాయి. అయినా నేను ఏ సినిమానూ వదులుకోను. నేను చేయాల్సిన పని ఏదైనా దాన్ని బాగా చేసి ముందుకు సాగాలి. జీవితంలో ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారు. మనం కూడా అంతే.. ముందుకు సాగిపోవడమే".

### దీనికి సోషల్ మీడియా ఓ కారణం

"నేను చిత్రపరిశ్రమకు వచ్చి 15ఏళ్లకు పైగానే అవుతుంది. అప్పటి నుంచి నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను సినీరంగంలోకి అడుగుపెట్టినప్పటితో పోలిస్తే.. ఇప్పుడు పరిశ్రమ చాలా మారిపోయింది. అందుకు సోషల్ మీడియా పెరుగుదల కూడా ఒక కారణమే. అప్పట్లో సోషల్ మీడియా ఉన్నప్పటికీ.. దాని ప్రభావం అంతగా ఉండకపోయేది. అందుకే నేను కాస్త అనుకూలమైన సమయంలోనే చిత్రపరిశ్రమకు వచ్చానని అనిపిస్తోంది. అనుభవం నన్ను మెరుగైన నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దడమే కాకుండా ఒక వ్యక్తిగా నాలో మార్పును కూడా తీసుకువచ్చింది. నేను పని మొదలు పెట్టినప్పుడు అక్షరాలా ఒక పసిపాపను. అప్పటితో పోలిస్తే.. ఇప్పుడు నేను పూర్తిగా భిన్నమైన వ్యక్తిని".

## అగ్రతారల మూవీకి త్రిష దూరం

### కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హాసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ



తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.